e
ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 13-03-2026 సంపుటి : 1 సంచిక :265 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## సంపద సృష్టికి అన్ని అవకాశాలు ఉపయోగించుకోవాలి

-పెట్టుబడులను ఆకర్షించడంలో జిల్లాల మధ్య పోటీ ఉండాలని, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో జిల్లాలకు ర్యాంకులు ఇస్తామని ప్రకటించారు.- పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూ కేటాయింపులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని కలెక్టర్లను ఆదేశించారు.- విశాఖపట్నం, అమరావతి, తిరుపతి ప్రాంతాలను ప్రత్యేక ఆర్థిక అభివృద్ధి మండలాలుగా తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు.- దీనిని 'మరో గోవా'గా తీర్చిదిద్దే అవకాశం ఉందన్నారు.- సంక్షేమ పథకాలు (సూపర్ సిక్స్), వైద్యం, విద్య మరియు నైపుణ్యాభివృద్ధిపై జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించారు.



నీటిని సక్రమంగా వినియోగించుకుంటేనే ప్రయోజనం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భవిష్యత్ తరాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన రెండో రోజు కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. పెట్టుబడులు, వైద్యం, సూపర్ సిక్స్- సంక్షేమం, ఆదాయార్జన శాఖలు, విద్య- నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై చర్చిస్తున్నారు. జిల్లాల వారీగా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలను సీఎం అధికారులకు వివరించారు. "రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా మార్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. సంపద సృష్టించేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఎలా ఉన్నామో జిల్లాల వారీగా వివరాలు ఉండాలి. గత వైకాపా హయాంలో పెట్టుబడులకు ఎవరూ ముందుకు రాలేదు. ఉన్న కంపెనీలు కూడా పారిపోయిన పరిస్థితి అందరం చూశాం. వనరులు ఉన్నా సరైన రీతిలో ఉపయోగించుకోవాలి. లేదంటే వ్యర్థమే" అని చంద్రబాబు అన్నారు.

## వంట నూనెలపై సైతం యుద్ధం ప్రభావం..

- లీటర్ ప్యాకెట్‌పై 10 రూపాయలు పెంపు!
- గ్యాస్ ధరలపైనే కాదు వంట నూనెలపై సైతం యుద్ధం ప్రభావం
- ప్యాకెట్‌కు పది రూపాయలు అదనం
- గగ్గోలు పెడుతున్న జనాలు



ఇరాన్ యుద్ధం గ్యాస్ ధరలపైనే కాదు వంట నూనెలపై సైతం ప్రభావం చూపిస్తుంది. ఇరాన్-ఇజ్రా యెల్, అమెరికా యుద్ధాల ప్రభావంతో వంటకు ఉపయోగించే ఆయిల్ ధరపై ఎఫెక్ట్ చూపుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరులో రెండు వారాల కిందట ధరలతో పోల్చుకుంటే.. ప్యాకెట్‌కు పది రూపాయలు అదనంగా పెంచి అమ్ముతున్నారు. దాంతో జనాలు గగ్గోలు పెడుతున్నారు. వంట నూనె తప్పనిసరి కాబట్టి.. ఎక్కువ పెట్టైనా తప్పక కొన్సాల్సిన పరిస్థితి నెలకొంది.యుద్ధం కొనసాగితే వంట నూనె ధరలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడం వల్ల ధరలు పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఏలూరు జిల్లాకు వంట నూనెకు సంబంధించిన ముడిసరుకు జలమార్గం ద్వారానే జరుగుతుంది.

## ప్రపంచ దేశాలపై ట్రంప్ మరో అస్త్రం..

- తగ్గేదేలే అంటున్న ట్రంప్
- ప్రపంచ దేశాలపై ట్రంప్ మరో అస్త్రం
- లిస్ట్‌లో భారత్, చైనా సహా 16 దేశాలు




ప్రపంచమంతా అల్లకల్లోలం అయిపోతున్నా.. ట్రంప్ మాత్రం తనకేమీ పట్టనట్టు "తగ్గేదేలే" అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే గ్లోబల్ టారిఫ్‌లను అమెరికా సుప్రీం కోర్టు తిరస్కరించింది. ఈ పరిణామం ట్రంప్ సర్కార్‌కు గట్టి ఎదురుదెబ్బగానే మిగిలింది. ఆ షాక్‌తో ఆగ్రహంతో రగిలిపోయిన ట్రంప్.. అలా సుంకాలను రద్దు చేసిందో లేదో.. వెనువెంటనే ప్రపంచ దేశాలపై 10 శాతం సుంకం విధించారు. అహం చల్లారలేదో.. ఏమో తెలియదు గానీ గంటల వ్యవధిలోనే 10 శాతాన్ని 15 శాతానికి పెంచేశారు. ఈ సుంకాలను 150 రోజులు అమలు చేస్తున్నట్లుగా ట్రంప్ ప్రకటించారు.

ఇదంతా ఒకెత్తు అయితే తాజాగా మరో అస్త్రాన్ని బయటకు తీశారు. ప్రపంచ దేశాలపై సెక్షన్ 301 ఆయుధాన్ని బయటకు తీశారు. ఎలాగైనా ప్రపంచ దేశాల నుంచి సుంకాల వసూలు చేయాలన్న లక్ష్యంతో ఉన్న ట్రంప్ ఈ కొత్త అస్త్రాన్ని వెలుగులోకి తెచ్చారు. సెక్షన్ 301 అస్త్రంతో భారత్, చైనా సహా 16 వాణిజ్య భాగస్వామ్య దేశాలపై దర్యాప్తు జరగనుంది. ఈ మేరకు అమెరికా వాణిజ్య శాఖ ప్రతినిధి జెమిసన్ గ్రీర్ ఒక కీలక ప్రకటన చేశారు.

## అటానమస్ మారిటైం షిప్‌యార్డుతో నూతన ఆవిష్కరణలకు ఊతం



అమరావతి: అటానమస్ మారిటైమ్ షిప్‌బిల్డింగ్ సిస్టమ్స్ సెంటర్‌కు నెల్లూరులో మంత్రి లోకేశ్ శంకుస్థాపన చేయనుండటం గర్వకారణమని మంత్రి నారాయణ అన్నారు. భారతదేశ స్వదేశీ రక్షణ ఉత్పత్తుల తయారీ సామర్థ్యాన్ని ఈ ప్రాజెక్టు మరింత బలోపేతం చేయనుందని చెప్పారు. "సముద్ర సాంకేతికతలో ఈ ప్రాజెక్టు నూతన ఆవిష్కరణలకు ఊతమివ్వనుంది. తీరప్రాంత పర్యవేక్షణ, రక్షణ సిద్ధతను మరింత బలపరచడంలో కీలకపాత్ర పోషించనుంది. ఈ ప్రాజెక్టును జువ్వలదిన్నెకు తీసుకురావడంలో కృషి చేసిన మంత్రి లోకేశ్‌కు అభినందనలు" అని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## క్యాప్ జెమినీ గ్లోబల్ సీఈవోతో మంత్రి లోకేశ్ భేటీ

క్యాప్ జెమినీ గ్లోబల్ సీఈవో ఐమాన్ ఎజత్‌తో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖలో క్యాప్ జెమినీ సంస్థ ఏర్పాటుపై చర్చించారు. ఇప్పటికే మధురవాడ ఐటీ పార్కుల్ హిల్-1పై 20 ఎకరాల భూమిని ఈ సంస్థ కోసం పరిశీలించారు. అడివివరం, ఆనందపురం పరిధిలో రెండు చోట్ల సంస్థ ప్రతినిధులు భూములను పరిశీలించారు. తాత్కాలిక కార్యకలాపాలకు సెంట్రల్ పార్కు సమీపంలో ఓ ప్రైవేటు భవనాన్ని ఎంపిక చేశారు.



## నాడు నల్లకాల్వలో మాట.. నేడు పార్టీగా రూపం!

నేడు వైసీపీ ఆవిర్భావ దినోత్సవం
పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న వైసీపీ
పార్టీ జెండాను ఆవిష్కరించిన వైసీపీ అధినేత వైఎస్ జగన్



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేడు 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటోంది. 2011 మార్చి 12న స్థాపించబడిన వైసీపీ.. ఇప్పుడు 16వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగన్ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. పార్టీ స్థాపన సమయంలో తాను ఒక్కడినే ఉన్నానని, కానీ ఇప్పుడు కోట్లాది మంది ప్రజల ఆశీర్వాదంతో వైసీపీ ఒక పెద్ద శక్తిగా ఎదిగిందని చెప్పారు. 'నల్లకాల్వలో ఇచ్చిన మాటే పార్టీ ఆవిర్భావానికి ప్రధాన కారణమైంది. ఆ ఒక్క మాట రాష్ట్ర రాజకీయాల దశ, దిశను మార్చింది' అని పేర్కొన్నారు.

## ఆర్థిక విధ్వంసానికి పాల్పడింది జగనే



వైకాపా ప్రభుత్వంలో అంకెల గారడీతో జగన్ చేసిన ఆర్థిక విధ్వంసానికి రాష్ట్రం బలైందని మంత్రులు మండిపడ్డారు. దాని పర్యవసానాల్ని కూటమి ప్రభుత్వం భరిస్తోందన్నారు. అసెంబ్లీలో చర్చించాల్సిన అంశాల్ని నాలుగు గోడల మధ్య ప్రెస్‌మీట్లు పెట్టి చెప్పడమేంటని జగన్‌ను నిలదీశారు.ప్రజారోగ్యం మీద చిత్తశుద్ధి ఉంటే రూ.3 వేల కోట్ల బకాయిలు ఎందుకుపెట్టారని ప్రశ్నించారు. రైతు భరోసా కింద ప్రతి రైతుకు రూ.13,500 ఇస్తానని...రూ.ఆరు వేలు ఎగ్గొట్టిన చరిత్ర వైకాపా వాళ్లదని మంత్రులు అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, సవిత, కొండపల్లి శ్రీనివాస్, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తదితరులు విరుచుకుపడ్డారు.

# సంపాదకీయం

## విదేశాంగ నీతిలో తప్పటడుగులు..

మేము నిటారుగా నిల్చుంటాం. ఎవరిముందూ తలవంచం. మా మిత్రులందరికీ స్నేహహస్తం అందుబాటులో ఉంటుంది. మా వ్యవహారాల్లో ఎవరి జోక్యాన్ని సహించం'. 1982లో నాటి భారత ప్రధాని ఇందిరాగాంధీ అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్య ఇది. భారత్‌ను అమెరికా శిబిరంలో చేరాలని ప్రెసిడెంట్ రీగన్ చేసిన ప్రతిపాదనకు ఇందిర నిష్కర్షగా చెప్పిన సమాధానం అది. ఆమె ఈ మాటల్ని ఎక్కడో అనలేదు. తన అమెరికా పర్యటనలో, సాక్షాత్తు రోనాల్డ్ రీగన్ సమక్షంలోనే అమెరికా, రష్యాల మధ్య సాగుతున్న ప్రచ్ఛన్న యుద్ధంలో-- తాము ఎవరి పక్షమూ వహించబోమని, దౌత్యపరంగా తమది తటస్థ వైఖరి అని కుండ బద్దలు కొట్టినట్లు చెప్పారు ఇందిర.దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మొదలుకొని, అటల్ బిహారీ వాజపేయి వరకు, మధ్యలో దేశ ప్రధానులుగా కాంగ్రెస్ పార్టీ వారున్నా, కాంగ్రెసేతర పార్టీలకు చెందిన వారెవరున్నా.. భారతదేశ విదేశాంగ విధానం సుదృఢంగా అలీన విధానం (నాన్ అలైన్డ్) గానే కొనసాగింది. నిజానికి ఆనాటి భారత్ నేటి మాదిరిగానే ప్రబల ఆర్థికశక్తిగా లేదు. పేదరికం, అవిద్య, నిరుద్యోగం వంటి ఎన్నో సామాజిక, ఆర్థిక రుగ్మతలతో దేశం సతమతమవుతోంది. అయినప్పటికీ అన్న వస్త్రాల కోసమో, అణ్వాయుధాల కోసమో భారత్ ఎవరిముందూ తలవంచలేదు. దేశాన్ని ఎవరు ఏలుతున్నా.. వారు ఏకపక్షంగా తమకు తోచినట్టుగా నిర్ణయాలు తీసుకోలేదు. సొంత పార్టీ నేతలను, దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీల నేతలను కలుపుకుని అందరి సలహాలు, సూచనల మేరకు విదేశాంగ విధానాన్ని తీర్చిదిద్దారు. ప్రధానంగా దేశ ప్రయోజనాలు, మరీ ముఖ్యంగా ప్రపంచ మానవాళి శాంతి సౌభాగ్యాలకు దోహదం చేసే విదేశాంగ విధానాన్ని అనుసరించారు. కొన్ని సందర్భాలలో విదేశాంగనీతిలో రాజీపడవలసిన అనివార్యత ఏర్పడినా.. దేశ ప్రయోజనాల్ని ఎవరూ ఎన్నడూ పణంగా పెట్టలేదు. ఫలితంగానే నిన్నమొన్నటి వరకూ.. 'భారత' కీర్తి ప్రతిష్ఠల్ని అంతర్జాతీయంగా సమున్నత స్థాయికి తీసుకువెళ్లగలిగారు. అయితే, ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో నడుస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గత కొన్నేళ్లుగా అనుసరిస్తున్న ఏకపక్ష విదేశాంగ విధానంతో అంతర్జాతీయంగా మన దేశ ప్రతిష్ఠ మసకబారింది. దేశ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయి. భారతదేశం అనుసరించే విదేశాంగ విధానాన్ని ఒకప్పుడు వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి (స్ట్రాటజిక్ అటానమీ)గా చెప్పుకొనేవారు. దానివల్లనే దక్షిణాసియా దేశాలకు భారత్ ప్రాంతీయ నాయకత్వం వహించే స్థితికి చేరింది. కానీ, నేడు భారత విదేశాంగ విధానంలో స్పష్టత లోపించింది. ప్రత్యర్థి దేశాలకంటే వెనుకబడిపోయింది. అంతర్జాతీయంగా అనేక అవకాశాలు కోల్పోయింది. చివరకు-- నేడు భారత్ ఎవరిపక్షం ఎందుకు వహిస్తున్నదో, దానివల్ల సాధిస్తున్న ప్రయోజనాలేమిటో చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయి.

'ఎలాంటి స్నేహితులు ఉండాలో ఎంచుకొనే అవకాశం మీకు ఉంది. కానీ పొరుగున ఎవరు ఉండాలో నిర్ణయించడం మీ చేతుల్లో ఉండదు' అనేవారు అటల్‌బిహారీ వాజపేయి. ఆ కారణంగానే ఒక్క పాకిస్థాన్ మినహా మిగతా పొరుగు దేశాలతో వాణిజ్య, దౌత్య, సాంస్కృతికపరంగా చక్కటి సంబంధాలు నెలకొల్పడానికి ఆయన ప్రాధాన్యం ఇచ్చారు. భారత్ తనకు మించిన స్థాయిలో నేపాల్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్, శ్రీలంక, మాల్దీవులకు అన్ని రకాలుగా సాయం చేసింది. అఫ్ఘానిస్థాన్, బంగ్లాదేశ్‌లను దాదాపుగా ఒంటిచేత్తో పునర్నిర్మాణం చేసింది. అఫ్ఘానిస్థాన్ పార్లమెంట్ భవనం నిర్మాణం మొదలుకొని రోడ్లు, బ్రిడ్జిలు, టెలిఫోన్ వ్యవస్థ వరకు అనేక రంగాలలో సాయం చేసింది. 1971--72లో తూర్పు పాకిస్థాన్ విముక్తమై బంగ్లాదేశ్‌గా అవతరించడానికి పాకిస్థాన్‌తో యుద్ధమే చేసిన భారత్.. ఆనాడు బంగ్లాదేశ్ శరణార్థులకు చోటిచ్చింది. వారి ఆకలి దప్పులు తీర్చడానికి దేశ ప్రజలపై అదనపు పన్నులు వేసింది. శ్రీలంకలో వేర్పాటువాదాన్ని అణచడానికి భారత్ తన సైన్యాన్నే (ఇండియన్ పీస్ కీపింగ్ ఫోర్స్-- ఐపీకేఎఫ్) పంపింది. పొరుగు దేశాలైన మయన్మార్, మాల్దీవులకు సైతం సాయపడింది. కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా.. ఇదొక నిరంతర ప్రక్రియలా కొనసాగింది.నేడు 'నైబర్ హుడ్ ఫస్ట్' కాస్తా.. 'నైబర్ హుడ్ ఫర్‌గెట్'గా మారింది. భారత్‌ను ద్వేషించే దేశాలలో పాకిస్థాన్ సరసన బంగ్లాదేశ్ చేరిపోయింది. బంగ్లాదేశ్ పూర్తిగా చైనా చెప్పుచేతల్లోకి వెళ్లిపోయింది. హసీనా ప్రభుత్వ పతనం అనంతరం బంగ్లాదేశ్‌లో చైనా భారీగా పెట్టుబడులు పెట్టింది. మోంగ్లా ఓడరేవును, తీస్థా నదీ ముఖద్వారాన్ని చైనా అభివృద్ధి చేస్తోంది. నేపాల్, శ్రీలంక, మాల్దీవులతో సైతం భారత్ సంబంధాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఏదో సామెత చెప్పినట్లు.. సొమ్మూ పోయి, శని పట్టడానికి కారణం-- మన దౌత్యనీతిలో వచ్చిన మార్పే! పొరుగు దేశాలతో పరస్పర సహకారం, గౌరవం ఇచ్చిపుచ్చుకుంటూ స్వప్రయోజనాలను కాపాడుకోవలసిన దౌత్య విధానంలో రాజకీయాలు జొరబడడం వల్ల.. సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. బంగ్లాదేశ్‌లో అవామీలీగ్ నేత షేక్ హసీనాతో అనుబంధం పెంచుకోవడం వల్ల అమెను వ్యతిరేకించే బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ చైనాకు దగ్గరయింది. అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ అధినేత తారిక్ రెహ్మాన్ చైనాకు తమ దేశపు తలుపులు బార్లా తెరిచాడు. అమెరికా విషయంలో కూడా ప్రధాని నరేంద్రమోదీ ఈ విధంగానే వ్యవహరించారు. ట్రంప్‌ను గెలిపించాలని ఆ దేశం వెళ్లి ఇండియన్ దయాస్పోరాకు పిలుపునిచ్చారు. పోనీ ట్రంప్ ఆ మేరకు నరేంద్రమోదీ పట్ల, భారత్ పట్ల కృతజ్ఞత చూపించాడా అంటే అదీలేదు. భారత్‌పై ఏకపక్షంగా టారిఫ్‌లు భారీగా విధించాడు. రష్యా నుంచి ముడి చమురు కొనుగోలుపై ఆంక్షలు విధించాడు. ఇరాన్ నుంచి కూడా చమురు దిగుమతి చేసుకోరాదని అంతకుముందే హెచ్చరించాడు. పైగా, అమెరికా ఆంక్షలకు తలొగ్గిన ఫలితంగా.. భారత మార్కెట్లను అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు ముంచెత్తబోతున్నాయి. దాంతో, భారత రైతాంగం పరిస్థితి ప్రశ్నార్థకం కావడం ఖాయం.ఇటీవల విశాఖలో జరిగిన నేవీ ఫ్లీట్‌లో పాల్గొని స్వదేశానికి బయలుదేరిన ఇరాన్ ఓడను హిందూ మహాసముద్రంలో అమెరికా అత్యంత అమానుషంగా ముంచేసిన ఘటనపై భారత్ నోరు మెదపలేదు. తమ అతిథిని ఆ విధంగా చేయడమేమిటని అమెరికాను ప్రశ్నించలేదు. హిందూ మహాసముద్రంలో దొంగచాటుగా అమెరికా తన జలాంతర్గాములను మోహరిస్తే దానిని తప్పని ఖండించలేదు. ఇక, ఇరాన్ అధినేత ఖొమేనీ హత్య జరిగిన ఆరు రోజుల అనంతరం భారత్ దౌత్యాధికారి ఒకరు ఢిల్లీలోని ఇరాన్ కాన్సులేట్‌కు వెళ్లి మొక్కుబడి సంతాపం తెలిపి వచ్చారు. ఈ దాడి ఘటనపై మన దేశాధినేత నోరు మెదపకపోవడం ఆశ్చర్యం. ఇరాన్ వద్ద అణ్వస్త్రాలు ఉండి ఉంటే.. ఈ పాటికే వాటిని ప్రయోగించి ఉండేది. ఆయా దేశాలను నాశనం చేయడానికి అమెరికా బూచీగా చూపించే అంశం-- అణ్వాయుధాలు కలిగి ఉండడం. దీనిని కూడా ఇండియా ప్రశ్నించలేకపోయింది. అన్నిటికంటే ముఖ్యంగా.. ఇరాన్‌తో యుద్ధానికి సిద్ధపడిన ఇజ్రాయెల్ దేశంలో, మన ప్రధాని నరేంద్రమోదీ పర్యటించడమే ఆశ్చర్యం. ఇజ్రాయెల్‌ను పర్యటించిన ఏకైక భారత ప్రధాని ఇప్పటివరకు ఒక్క మోదీయే. ఈ పర్యటనలో ప్రధాని మోదీ.. హమాస్‌తో ఇజ్రాయెల్ జరిపిన యుద్ధంలో చనిపోయిన 1,219 ఇజ్రాయెలీలకు సంతాపం వ్యక్తం చేశారేతప్ప, ఇప్పటివరకు అసువులు బాసిన 70 వేల మంది పాలస్తీనీయుల పట్ల చుక్క కన్నీరు కూడా కార్చలేకపోయారు.

# సంపద సృష్టికి అన్ని అవకాశాలు ఉపయోగించుకోవాలి: చంద్రబాబు

నీటిని సక్రమంగా వినియోగించుకుంటేనే ప్రయోజనం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భవిష్యత్ తరాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన రెండో రోజు కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. పెట్టుబడులు, వైద్యం, సూపర్ సిక్స్- సంక్షేమం, ఆదాయార్జన శాఖలు, విద్య- నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై చర్చిస్తున్నారు. జిల్లాల వారీగా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలను సీఎం అధికారులకు వివరించారు.

"రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా మార్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. సంపద సృష్టించేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఎలా ఉన్నామో జిల్లాల వారీగా వివరాలు ఉండాలి. గత వైకాపా హయాంలో పెట్టుబడులకు ఎవరూ ముందుకు రాలేదు. ఉన్న కంపెనీలు కూడా పారిపోయిన పరిస్థితి అందరం చూశాం. వనరులు ఉన్నా సరైన రీతిలో ఉపయోగించుకోవాలి. లేదంటే వ్యర్థమే" అని చంద్రబాబు అన్నారు.

### అమరావతిలో క్రియేటివ్ సిటీ

అమరావతిలో క్రియేటివ్ సిటీ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఏఐ, ఫిలిమ్, కంటెంట్ క్రియేషన్ పరిశ్రమలకు పెద్దపీట వేస్తామని చెప్పారు. ఏమీ లేని ప్రాంతాల్లోనే కొన్ని దేశాల్లో టూరిజం అభివృద్ధి చేస్తున్నారని, రాష్ట్రంలోనే అనేక చరిత్రాత్మక ప్రాంతాలు, పుణ్యక్షేత్రాలు ఉన్నందున వాటిని అభివృద్ధి చేసే అంశంపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. "సూర్యలంక మరో గోవాగా తయారవుతుంది. తిమ్మమ్మ మర్రిమాను వద్ద మౌలిక సదుపాయాలు కల్పిస్తే బాగుంటుంది. కంభం చెరువు అసియాలోనే అతిపెద్ద మానవనిర్మిత నీటి వనరు" అని చంద్రబాబు అన్నారు.

### స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో పోటీపడాలి

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో జిల్లా కలెక్టర్లు పోటీపడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో జిల్లాల వారీగా ర్యాంకులు ఇస్తామని తెలిపారు. పెట్టుబడులు రాబట్టడంలో కలెక్టర్లు క్రియాశీలకంగా ఉండాలని సీఎం స్పష్టం చేశారు. జిల్లాల్లో ఉన్న అవకాశాలు, అనుకూలతల ఆధారంగా పెట్టుబడులు సహా, వివిధ రంగాలను ప్రోత్సహించేలా కలెక్టర్లు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. భూ కేటాయింపులు కూడా యుద్ధ ప్రాతిపదిక జరిగేలా కలెక్టర్లు చూడాలని సూచించారు. మధ్యాహ్నం నుంచి శాంతిభద్రతల అంశంపై సీఎం సమీక్షించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌కు డీజీపీ, జిల్లాల ఎస్పీలు హాజరుకానున్నారు.

# వంట నూనెలపై సైతం యుద్ధం ప్రభావం..

## లీటర్ ప్యాకెట్‌పై 10 రూపాయలు పెంపు!

ఇరాన్ యుద్ధం గ్యాస్ ధరలపైనే కాదు వంట నూనెలపై సైతం ప్రభావం చూపిస్తుంది. ఇరాన్-ఇజ్రా యెల్, అమెరికా యుద్ధాల ప్రభావంతో వంటకు ఉపయోగించే ఆయిల్ ధరపై ఎఫెక్ట్ చూపుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరులో రెండు వారాల కిందట ధరలతో పోల్చుకుంటే.. ప్యాకెట్‌కు పది రూపాయలు అదనంగా పెంచి అమ్ముతున్నారు. దాంతో జనాలు గగ్గోలు పెడుతున్నారు. వంట నూనె తప్పనిసరి కాబట్టి.. ఎక్కువ పెట్టైనా తప్పక కొన్నాల్సిన పరిస్థితి నెలకొంది.యుద్ధం కొనసాగితే వంట నూనె ధరలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడం వల్ల ధరలు పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఏలూరు జిల్లాకు వంట నూనెకు సంబంధించిన ముడిసరుకు జలమార్గం ద్వారానే జరుగుతుంది. యుద్ధం రాకముందే సాధారణంగానే వంట నూనె ధరలు భారీగా పెరిగాయి. ఆ మధ్య లీటర్ ప్యాకెట్ ధర రూ.120కి తక్కువగా ఉండగా.. కొన్ని రోజులకు రూ.14-150కి చేరింది. ఇప్పుడు లీటర్ ప్యాకెట్ ధర రూ.170గా ఉంది. దీనికి పది రూపాయలు అదనంగా అమ్ముతున్నారు. యుద్ధం ఇలానే కొనసాగితే పరిస్థితి ఎలా ఉంటుందో మరి. ఉక్రెయిన్ యుద్ధం సమయంలోనూ వంట నూనె ధరలు భారీగా పెరిగాయి. కొరత సృష్టించి బ్లాక్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

మరోవైపు కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలిపివేయడంతో రాజమండ్రిలోని హోటల్స్ రెస్టారెంట్లు మూతపడుతున్నాయి. అంతర్జాతీయ యుద్ధ పరిస్థితులు ప్రభావంతో హోటల్స్, రెస్టారెంట్లు సంక్షోభంలో పడ్డాయి. కొన్ని హోటల్స్, రెస్టారెంట్లు ఉదయం పూట తీసి రాత్రులు కట్టేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న గ్యాస్ నిలవలు నిండుకొనడంతో ఇక హోటల్స్, రెస్టారెంట్లు మూసివేయడం తప్ప మరో మార్గం లేదని హోటల్ అసోసియేషన్ ప్రతినిధులు గగ్గోలు పెడుతున్నారు. హోటల్స్ లో పనిచేసే కొంతమంది కార్మికులను పనిలోకి రావద్దని తిరిగి పంపేస్తున్నారు. తక్కువ గ్యాస్ తో తయారయ్యే వంటకాలు మాత్రమే కస్టమర్లకు సఫరా చేస్తున్నారు.

# ప్రపంచ దేశాలపై ట్రంప్ మరో అస్త్రం..

ప్రపంచమంతా అల్లకల్లోలం అయిపోతున్నా.. ట్రంప్ మాత్రం తనకేమీ పట్టనట్టు "తగ్గేదేలే" అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే గ్లోబల్ టారిఫ్‌లను అమెరికా సుప్రీం కోర్టు తిరస్కరించింది. ఈ పరిణామం ట్రంప్ సర్కార్‌కు గట్టి ఎదురుదెబ్బగానే మిగిలింది. ఆ షాక్‌తో ఆగ్రహంతో రగిలిపోయిన ట్రంప్.. అలా సుంకాలను రద్దు చేసిందో లేదో.. వెనువెంటనే ప్రపంచ దేశాలపై 10 శాతం సుంకం విధించారు. అహం చల్లారలేదో.. ఏమో తెలియదు గానీ గంటల వ్యవధిలోనే 10 శాతాన్ని 15 శాతానికి పెంచేశారు. ఈ సుంకాలను 150 రోజులు అమలు చేస్తున్నట్లుగా ట్రంప్ ప్రకటించారు.ఇదంతా ఒకెత్తు అయితే తాజాగా మరో అస్త్రాన్ని బయటకు తీశారు. ప్రపంచ దేశాలపై సెక్షన్ 301 ఆయుధాన్ని బయటకు తీశారు. ఎలాగైనా ప్రపంచ దేశాల నుంచి సుంకాల వసూలు చేయాలన్న లక్ష్యంతో ఉన్న ట్రంప్ ఈ కొత్త అస్త్రాన్ని వెలుగులోకి తెచ్చారు. సెక్షన్ 301 అస్త్రంతో భారత్, చైనా సహా 16 వాణిజ్య భాగస్వామ్య దేశాలపై దర్యాప్తు జరగనుంది. ఈ మేరకు అమెరికా వాణిజ్య శాఖ ప్రతినిధి జెమిసన్ గ్రీర్ ఒక కీలక ప్రకటన చేశారు. 1974 వాణిజ్య చట్టంలోని సెక్షన్ 301 కింద.. భారత్, చైనా, యూరోపియన్ యూనియన్, స్విట్జర్లాండ్, నార్వే, ఇండోనేసియా, మలేసియా, కాంబోడియా, థాయ్‌లాండ్, దక్షిణ కొరియా, సింగపూర్, వియత్నాం, తైవాన్, బంగ్లాదేశ్, మెక్సికో, జపాన్ దేశాలపై ఈ దర్యాప్తు జరగనుంది. ఈ దేశాల్లో కెనడా లేకపోవడం ఆశ్చర్యం కలిగించింది.

### సెక్షన్ 301 అంతరార్థం ఇదే

గ్లోబల్ టారిఫ్‌లను అమెరికా సుప్రీం కోర్టు రద్దు చేసిన కారణాన ఇతర దేశాలు అనుసరిస్తున్న "అన్యాయమైన వాణిజ్య విధానాలను" సవాలు చేసేందుకు అమెరికా దగ్గర ఉన్న పవర్‌ఫుల్ ఆయుధమే సెక్షన్ 301. వాణిజ్య భాగస్వాములు అనుసరిస్తున్న ట్రేడ్ పాలసీలు.. అమెరికా వ్యాపారాలకు, ప్రయోజనాలకు నష్టం కలిగిస్తున్నాయా? అనేదానిపై ఈ చట్టం కింద అమెరికా దర్యాప్తు చేసేందుకు అధికారం లభిస్తుంది. ఏదైనా దేశం తమకు నష్టం కలిగించేలా ట్రేడ్ పాలసీలను అనుసరిస్తుందని తేలితే.. ప్రపంచ వాణిజ్య సంస్థ అనుమతి లేకుండానే ఆ దేశంపై ఏకపక్షంగా చర్యలు తీసుకునేందుకు ఈ చట్టం కింద అధికారం ఉంటుంది. అలాంటి దేశాలపై చట్టబద్ధంగా భారీ సుంకాలు విధించడం లేదా ప్రతీకార చర్యలు తీసుకునేందుకు అమెరికాకు మార్గం సుగమం అవుతోంది. అందుకోసమే ట్రంప్ సర్కార్ తాజాగా సెక్షన్ 301 అస్త్రాన్ని బయటకు తీసింది.ఇప్పటికే పశ్చిమాసియా సంక్షోభంతో ప్రపంచ దేశాలు అల్లాడిపోతుంటే.. తాజాగా ట్రంప్ పరిపాలన సెక్షన్ 301 అస్త్రాన్ని వాణిజ్య దేశాలపై సంధిస్తోంది. ఈ పరిణామాలు ఎటువైపు దారి తీస్తాయో వేచి చూడాలి.

# ఆర్థిక విధ్వంసానికి పాల్పడింది జగనే

అమరావతి : "జగన్ రైతు వ్యతిరేక విధానాలతో నష్టపోయి ఆత్మహత్యలు చేసుకున్న 81 మంది అన్నదాతల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం పరిహారం చెల్లించింది. వైకాపా ప్రభుత్వం పంట బీమా ప్రీమియం చెల్లించకపోవడంతో మూడు సీజన్లకు సంబంధించిన రూ.1,990 కోట్ల భారం ప్రస్తుత ప్రభుత్వంపై పడింది" అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు."జగన్ జమానాలో శ్రీవారి పరకామణిలో రూ.75 వేల విలువైన డాలర్లు దొంగతనం చేసిన వ్యక్తి..రూ.15 కోట్లు తితిదేకు రాసిచ్చి పునీతుడయ్యారని జగన్ చెప్పడం విడ్డూరంగా ఉంది. రూ.వేల కోట్ల అక్రమార్జనకు పాల్పడ్డారని సీబీఐ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయన అదే రీతిలో భారీ చెల్లింపులు చేసి పునీతులవుతారా" అని మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రశ్నించారు."బీసీ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ ఛార్జీల కింద చెల్లించాల్సిన రూ.110 కోట్లను జగన్ ఎగ్గొట్టారు. ఆయన విద్యుత్ ఛార్జీలు పెంచితే..ట్రూడౌన్‌తో వాటిని తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానిది"అని మంత్రి సవిత తెలిపారు."వైకాపా ప్రభుత్వంలో 11 లక్షల పింఛన్లను అన్యాయంగా తొలగించి పేదల పొట్టగొట్టారు. మృతి చెందినవారు, శాశ్వతంగా వలస వెళ్లినవారివే కూటమి ప్రభుత్వంలో తొలగించాం. స్పౌస్ కోటాలో ప్రతి నెలా వితంతువులకు పింఛన్లు మంజూరు చేస్తున్నాం. జగన్ తన సొంత ఛానల్, అనుకూల మీడియాలో ఆరు లక్షల పింఛన్లు తొలగించారని....మరో 7.46 లక్షల పింఛన్లు తొలగించబోతున్నారంటూ అసత్యాలు ప్రచారం చేయిస్తున్నారు" అని సెర్ప్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు."వైకాపా ప్రభుత్వంలో రోజుకు సగటున నలుగురు బాలికలపై అఘాయిత్యాలు జరిగాయి. తాడేపల్లి ప్యాలెస్‌కు కూతవేటు దూరంలో ఓ అంధ బాలికపై అత్యాచారం జరిగినా జగన్ పట్టించుకోలేదు. 2 శాతం కేసుల్లోనే శిక్షలు పడటం ఆయన వైఫల్యం. అలాంటి వ్యక్తి మహిళల భద్రత గురించి మాట్లాడటం సిగ్గుచేటు" అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు.

# నల్లకాల్వలో ఇచ్చిన మాటే.. పార్టీ ఆవిర్భావానికి ప్రధాన కారణం!

దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి మరణం తర్వాత ఆయన ఆశయాలను కొనసాగిస్తానని, ఆయన మరణాన్ని తట్టుకోలేక చనిపోయిన కుటుంబాలను పరామర్శిస్తానని జగన్ నల్లకాల్వలో ఇచ్చిన మాట (ఓదార్పు యాత్ర) ఆ పార్టీ స్థాపనకు పునాది వేసింది. ఓదార్పు యాత్రకు కాంగ్రెస్ పార్టీ అడ్డు చెప్పడంతో.. ఇచ్చిన మాట కోసం ఆ పార్టీని వదిలి, వైయస్సార్సీపీని జగన్ స్థాపించారు.'అప్పట్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ అధికారంలో ఉన్నప్పటికీ ఎలాంటి భయం లేకుండా ప్రజల కోసం పోరాటం చేశా. మొదటి నుంచీ ప్రజలు, దేవుడ్నే నమ్ముకుని ముందుకు సాగా. వైసీపీ ఆవిర్భావం తర్వాత దేశ రాజకీయాల్లో కూడా మార్పులు కనిపించాయి. వైసీపీ కార్యకర్తలు ఎప్పుడూ గర్వంగా కాలర్ ఎగరేసేలా పార్టీ నిలుస్తుంది. ఈ పార్టీ కొన్ని కోట్ల మంది ప్రజలది. అందరి ఆశలు, ఆకాంక్షలకు ప్రతీకగా పార్టీ నిలిచింది. పార్టీ లోపల ఎప్పుడూ విలువలు, విశ్వసనీయతకు పెద్దపీట వేస్తాం. నాపై ప్రేమాభిమానాలు చూపుతున్న కార్యకర్తలు, అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. వైసీపీని అభిమానించే ప్రతి ఒక్కరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు' అని వైఎస్ జగన్ తెలిపారు.

# సర్వేంద్రియానం నయనం ప్రధానం

**– విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాధాకృష్ణయ్య**



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

సర్వేంద్రియానాం నయనం ప్రధానమని, ప్రతి విద్యార్థి ఆరోగ్యకరంగా ఉంటేనే చదువులో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించగలుగుతారని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఏర్పాటుచేసిన సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఏలూరు టీం ఆధ్వర్యంలో స్థానిక అగ్రహారంలోని కస్తూరిబా నగరపాలక బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య( చంటి)కి తొలుత ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో గతంలో సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్ళు అవసరమైన విద్యార్థినులకు ఎమ్మెల్యే బడేటి చంటి చేతుల మీదుగా ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ కంటిచూపును కోల్పోతే జీవితం అంధకారం అయిపోతుందన్నారు. అలాకాకుండా కంటిచూపు సమస్యతో ఇబ్బందిపడ్తోన్న చిన్నారుల నేత్ర సంరక్షణకు కంకణం కట్టుకోవడం శుభపరిణామని, ఈ విషయంలో నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషదాయకమన్నారు. విద్యార్థులకు చిన్న వయసులో వచ్చే కంటి సమస్యలను గుర్తించి పరిష్కారం చూపడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు తమ కంటి సంరక్షణకు చేపట్టాల్సిన జాగ్రత్తలను తూచా తప్పకుండా పాటించాలని ఆయన సూచించారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని, వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన హితవు పలికారు. ఇప్పటివరకు సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 11 వేల మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ఈనెల 17వ తేదీన స్థానిక కెపిడిటీ స్కూల్ ఆడిటోరియంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రకటించారు. 22 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఈ జాబ్ మేళాలో పాల్గొని తమ కంపెనీలలో నిరుద్యోగులకు అవకాశాలు కల్పించనున్నారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యావంతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏలూరు నగర టిడిపి అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, చోడే బాలు, డీఈవో ఎం వెంకట లక్ష్మమ్మ, ఎంఈఓ -2 అనిల్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవీలత, సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఏలూరు టీం ఆర్గనైజర్ మారగాని చంద్ర కిరణ్, కమిటీ సభ్యులు రాజనాల సాయికిరణ్, పయ్యావుల ప్రవీణ్, రాజనాల రామచంద్రరావు, శ్రీనివాస్, కొప్పుల వెలమ సంఘం అధ్యక్షులు భీమవరపు పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లాలో వరదల నివారణకు పటిష్ట చర్యలు

**– ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

ఎఫ్ఎంబిఏపి కింద వరద నియంత్రణ చర్యలకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసిందని,తమ్మిలేరు, ఎర్రకాలవ, కొవ్వాడ కాల్వల వరద రక్షణ పనులు ఇప్పటికే మొదలయ్యాయని ?ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రశ్నకు కేంద్ర జల శక్తి శాఖ సహాయ మంత్రి సమాధానం. చెప్పారు. 2021-26 కాలానికి గాను వరద నియంత్రణ, సముద్ర కోత నిరోధక పనుల కోసం రాష్ట్రాలకు సహాయం అందించడానికి కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రాయోజిత "వరద నిర్వహణ మరియు సరిహద్దు ప్రాంతాల కార్యక్రమంను అమలు చేస్తోందని కేంద్ర జల్ శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి తెలిపారు. వరద నష్టాన్ని తగ్గించడం కోసం ఏలూరు సహా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న వివిధ పథకాలు, కార్యక్రమాల వివరాలు కోరుతూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు గురువారం లోక్ సభలో కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. ఎఫ్ ఎంబిఏపి కింద చేర్చడానికి ఇప్పటివరకూ ఆంధ్రప్రదేశ్ నుండి ఎటువంటి ప్రాజెక్టు ప్రతిపాదన అందలేదన్నారు. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన సర్వేలు నిర్వహించడంతో సహా వరద నిర్వహణ మరియు కోత నిరోధక పథకాలను వారి ప్రాధాన్యత ప్రకారం రూపొందించి అమలు చేస్తాయన్నారు. కీలకమైన ప్రాంతాలలో వరదల నిర్వహణకు సాంకేతిక మార్గదర్శకత్వం మరియు ప్రోత్సాహక ఆర్థిక సహాయం అందించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు తోడ్పడుతుందని కేంద్ర మంత్రి రాజ్ భూషణ్ చౌదరి తెలిపారు. ఏలూరు జిల్లాలోని తమ్మిలేరు, ఎర్రకాలవ మరియు కొవ్వాడ కాల్వల వరద రక్షణ పనులపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రత్యేకంగా అడిగిన ప్రశ్నకు



సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి.. రూ. 470.71 లక్షల రాష్ట్ర విపత్తు ఉపశమన నిధులు (ఎస్డీఎంఎఫ్) ఉపయోగించి ఇప్పటికే ఈ కాలువలపై వరద నిర్వహణ పనులు చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలియచేసినట్లు స్పష్టం చేశారు. ?వరద నిర్వహణకు నిర్మాణేతర చర్యలలో భాగంగా, కేంద్ర జల సంఘం ఆంధ్రప్రదేశ్‌లో 36 జల పరిశీలన కేంద్రాలను నిర్వహిస్తోందని, వాటిలో రెండు ఏలూరు జిల్లాలో ఉన్నాయన్నారు. అదేవిధంగా కేంద్ర జల సంఘం ఆంధ్రప్రదేశ్‌లో 21 వరద అంచనా కేంద్రాలను కూడా నిర్వహిస్తోందని, వాటిలో ఒకటి ఏలూరు జిల్లాలో ఉందని తెలిపారు. వరద పీడిత గ్రామాల్లో వరద నిర్వహణ మరియు భద్రతా పద్ధతుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి రెవెన్యూ మరియు అటవీ శాఖలు, జలవనరుల శాఖతో కలిసి వివిధ కార్యక్రమాలను చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసిందని కేంద్ర జల్ శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి వివరించారు.

# మంచి ఆహారపు అలవాట్లే ఆరోగ్యకర జీవితం

**– యువతకు సూచించిన ఎమ్మెల్యే రాధాకృష్ణయ్య**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉంటే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చునని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా యువత ఆహార పదార్థాలను తీసుకునే విషయంలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏలూరు అగ్రహారంలోని ఎస్వీఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, అపోలో డయాలసిస్ క్లినిక్స్ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని



నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత డయాలసిస్ సేవలతో పాటు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి డయాలసిస్ చేయించుకున్న వారికి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిన్నతనం నుండే మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని హితవు పలికారు. ఆహారం తీసుకునే విషయంలో నిర్లక్ష్యం కారణంగా చిన్నతనంలోనే కిడ్నీలు దెబ్బతిని ఎంతోమంది డయాలసిస్ చేయించుకునే పరిస్థితిని ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రక్తదానం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించి, ఎక్కువమంది రక్తదానం చేసే విధంగా చైతన్యం తీసుకురావాలని ఎమ్మెల్యే బడేటి చంటి సూచించారు. నగరంలో ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ కన్నెగొళ్ల రామచంద్ర రావు ఆధ్వర్యంలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నెలకొల్పి ఎంతోమందికి సేవలందించడంతోపాటు పలువురికి ఉపాధి అవకాశాలు కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏలూరు నగర టిడిపి అధ్యక్షులు చోడే వెంకటరత్నం, డివిజన్ ప్రెసిడెంట్ మోహన్ బోస్లే, డాక్టర్ కన్నెగొళ్ల రామచంద్ర రావు, డాక్టర్ కన్నెగొళ్ల కార్తీక్, డాక్టర్ కన్నెగొళ్ల అనుదీప్, డాక్టర్ మానస, అపోలో డయాలసిస్ క్లినిక్స్ ఇన్చార్జి కె. శివకుమార్, ఆసుపత్రి మేనేజర్ కమలాకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు తూతా శ్రీను పాల్గొన్నారు.

# కుట్టుముల్ల చంద్ర నేతృత్వంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక

తొట్టంబేడు, మార్చి 12, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం



తొట్టంబేడు మండలం రామచంద్రపురం గ్రామదేవత అయిన మాతమ్మ తల్లి దేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం మరియు ఉత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డిని గ్రామస్తులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కుట్టుముల్ల చంద్రతో పాటుగా గ్రామ పెద్దలు, యువకులు ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఆహ్వాన పత్రికను అందజేసి, ఈ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించాలని కోరారు. గ్రామంలో నిర్వహించనున్న మాతమ్మ తల్లి దేవత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరగనున్నదని ఎమ్మెల్యే కి గ్రామస్తులు తెలిపారు. ఈ వేడుకలకు పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొననున్నట్లు కూడ పేర్కొన్నారు.ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కూడ గ్రామస్తులు ఇచ్చిన ఆహ్వానాన్ని స్వీకరించి కార్యక్రమానికి హాజరయ్యేందుకు తన సహకారం తప్పకుండా అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సరోజనమ్మ, మందా మస్తాన్, మందా వెంకటసుబ్బయ్య, మందా శ్యామలమ్మ, మల్లారపు మురళి, రమణయ్య, గిరి మరియు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

**– వైఎస్సార్ విగ్రహాలకు పాలాభిషేకం**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం కుక్కునూరు మండలంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా పార్టీ ఆఫీసుల వద్ద వైసీపీ జెండా ను ఆవిష్కరించారు.దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పాలాభిషేకం చేసిన తర్వాత పూలమాలలు సమర్పించారు.రామసింగారం, సంజయ్ నగర్ సెంటర్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాల వద్ద పార్టీ జెండా రంగులమాదిరిగా తయారుచేసిన కేక్ ను పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర రాజేష్ కట్ చేశారు.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ వైఎస్సార్ ఆశయాల సాధన కోసం ఆయన పాదాల చెంత 2011 మార్చి 12వ తేదీన పురుడుపోసుకున్న ప్రజల పార్టీనే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు.16 సంవత్సరాల ఈ ప్రయాణంలో అనేక పోరాటాలు చేసి,అనేక విజయాలు సాధించామని తెలిపారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజల ఆశీర్వాదాలతో ఎదిగిన ప్రజా పార్టీ వైసీపీ అని కొనియాడారు.16వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా పార్టీ కార్యకర్తలు, అభిమానులందరికీ స్వీట్లు పంచిపెట్టారు.ఈ వేడుకల్లో పార్టీ మండల ఉపాధ్యక్షులు రాయి సత్యనారాయణ, సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జి మాల్వేర్ చంటి నాయుడు,యూత్ నాయకులు రావు వినోద్, చేకూరి నవీన్ వర్మ, సాంబశివరావు, జడ్పీటీసీ కుందా నాగేశ్వరరావు,మాజీ సర్పంచ్ వేల్పుల శ్రీనివాసరావు,కుచ్చర్లపాటి నరసింహ రాజు పాల్గొన్నారు

## బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వైయస్సార్సీపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

శ్రీకాళహస్తి, మార్చి12, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం



శ్రీకాళహస్తి పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్ వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి మరియు జగనన్న కటౌట్‌కు పాలాభిషేకం నిర్వహించి పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి మరియు సంక్షేమం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జగన్ మోహన్ రెడ్డి విద్య, వైద్యం, పేదల సంక్షేమం వంటి అనేక రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని, భవిష్యత్తులో కూడా పార్టీ ప్రజల మద్దతుతో మరింత బలంగా ముందుకు సాగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ జెండాను ఎగురవేసి, నాయకులకు అభినందనలు తెలిపారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని నినాదాలతో ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష మరియు నాయకులు కార్యకర్తలు పెద్దయెత్తున పాల్గొన్నారు.

# మోటార్ సైకిళ్ల దొంగలు అరెస్ట్

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్



రాత్రిపూట గేటు తాళాలు పగలగొట్టి సెల్లార్లోని మోటార్ సైకిల్ ను,ఏలూరులోని వివిధ ప్రదేశాలలో మోటార్ సైకిల్ లను దొంగిలించిన ముగ్గురు దొంగలను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి చోరీ కాబడిన మోటార్ సైకిల్ లను పోలీసులు రికవరీ చేశారు. ఈ సంవత్సరం ఈ నెల7 వ తేదీన ఏలూరు పవర్ పేట లోని డీఎన్ఏ టి బాలుర వసతిగృహం నందు సెల్లార్ నందు గేటుకు తాళం పగలగొట్టి మోటార్ సైకిల్ ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసిన నేపథ్యంలో ఏలూరు జిల్లా ఎస్పి సూచన మేరకు ఏలూరు ఎస్డీపిఓ ఆధ్వర్యం లో సదరు నేరము చేసిన వ్యక్తి జాడ కనుగొనుటకుగాను ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేశారు. టీం సభ్యులైఊ ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ , ఎస్సైలు రామకృష్ణ రాజా ,ఏఎస్సైయేసు, హెచ్ సిరవి దర్యాప్తు చేపట్టగా, దర్యాప్తులో భాగంగా 11 వ తేదీన సాయంత్రం ఆరుగంటల సమయంలో ఏలూరు పట్టణం, తంగెళ్ళమూడి సెంటర్ నందు అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారిని విచారించగా ఈ నెల 7వ తేదీన ఏలూరు పవర్ పేట లోని డీఎన్ టీ బాలుర వసతిగృహం నందు సెల్లార్ నందు గేటుకు తాళం పగలగొట్టి మోటార్ సైకిల్ చోరీ గురించి,ఏలూరులోని వివిధ ప్రదేశాలలో మోటార్ సైకిల్ లను దొంగిలించిన వివరాలు తెలియచేశారు. వారి వద్ద నుండి చోరీ చేసిన 7 మోటార్ సైకిళ్లను రికవరీ చేశారు.ముద్దాయిలైన చిల్లా విజయ్ కుమార్,తుతిక శ్రీనివాస్,బొమ్మాళి శ్రీనివాస్ ఏలూరు కోర్టు ఎదుట ప్రవేశ పెట్టి, రిమాండ్ కు తరలించారు. ఈ కేసు దర్యాప్తు లో పాల్గొన్న ఏలూరు టూ టౌన్ సిబ్బంది ని ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ , ఏలూరు ఎస్డీపీఓ డి.శ్రవణ్ కుమార్ అభినందించారు.

# జన్మదినాన్ని సేవా దినంగా మార్చిన నత్తం హరిబాబు

శ్రీకాళహస్తి, మార్చి-12, గాయత్రి వార్తలు : రిపోర్టర్ : మునిరత్నం




ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల అభివృద్ధిలో భాగస్వాములవుదామని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం (ఏపిజేఎఫ్) తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తం హరిబాబు పిలుపునిచ్చారు . తొట్టంబేడు మండలంలోని బసవయ్య పాలెం గ్రామంలో గల భవిత కేంద్రంలో నత్తం హరిబాబు జన్మదినం సందర్భంగా విద్యార్థులకు భోజన ప్లేట్లు, గ్లాసులను వితరణగా అందించారు. అలాగే మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల్లో దాగివున్న ప్రతిభను తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. అలాగే వారి ప్రతిభను అభివృద్ధి చేసుకోవడంలో ప్రతిఒక్కరు ప్రోత్సాహకాన్ని అందించాలన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం భవిత కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిత కేంద్రాల ద్వారా ఎంతో మంది విద్యార్థుల జీవితాలు మెరుగు పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కలగుంట భరత్ రెడ్డి, దామా ధన శేఖర్, కాకి హరిబాబు, కోట చంద్రశేఖర్, గంధం చద్రశేఖర్ , షేక్ బాబ్జాన్, షేక్ జుమ్ లేషా, మునిశేఖర్, వెంకటేష్ ,గంధం ముని చంద్ర, రమేష్ , రాజా, సహిత విద్య ఉపాధ్యాయులు చైతన్య, నాగరాజు, మోహన్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సుమలత, అంగన్వాడీ కార్యకర్త రేవతి తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరు నియోజకవర్గంలో మిన్నంటిన వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గాయత్రి వార్తలు:

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 వసంతాలు పూర్తిచేసుకుని 16వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా కందుకూరు నియోజకవర్గవ్యాప్తంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. మాజీ శాసనసభ్యులు మరియు కందుకూరు నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అన్ని మండలాలు మరియు పట్టణ కేంద్రాల్లో పార్టీ శ్రేణులు ఈ ఉత్సవాలను పండుగలా జరుపుకున్నారు.?పోరాటాల




మధ్య పుట్టి, ప్రజా ఆశీర్వాదాలతో ఎదిగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.. మహిళలు, యువత, రైతులు, కార్మికులు మరియు దళిత బడుగు బలహీన వర్గాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తొలుత దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాలను ఆవిష్కరించి, కేక్ కటింగ్ కార్యక్రమాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాను నమ్మిన సిద్ధాంతం కోసం, తనను నమ్మిన ప్రజల కోసం గత 15 ఏళ్లుగా నిర్విరామంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ, నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా జగన్ అడుగులు వేస్తున్నారని కొనియాడారు. వేడుకల్లో భాగంగా కార్యకర్తలు, నాయకులు పరస్పరం మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలు రైతులకు భరోసా

- మన్నేపల్లి శ్రీనివాసులు

గాయత్రి వార్తలు:

రైతు కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి కల్పిస్తూ వారి ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని మాజీ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు తెలిపారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.4,000లు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం కింద రూ.2,000లు లబ్ధిదారుల ఖాతాల్లోకి ఈ నెల 13న జమ చేస్తారని అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని అన్నారు దేశవ్యాప్తంగా రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అలాగే రాష్ట్రంలో రైతులకు మరింత మేలు చేసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు



చేస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ అస్సాం రాష్ట్రంలోని గౌహతి నుంచి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృష్ణా జిల్లా గన్నవరం నుంచి రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నట్లు తెలిపారు. రైతులందరూ ఈ కార్యక్రమాన్ని టెలివిజన్ ద్వారా వీక్షించి ప్రభుత్వాలు అందిస్తున్న పథకాల గురించి అవగాహన పొందాలని సూచించారు. సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు రైతుల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు రైతుల ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం ఆశాభావం వ్యక్తం చేశారు

# మొక్కలు నాటడం అందరి సామాజిక బాధ్యత

- శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పిలుపు

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్



పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ (శాప్) రాష్ట్ర డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. పోలవరం నియోజకవర్గం పోలవరం మండలంలోని చేగొండపల్లి పంచాయతీ ఆవరణలో గురువారం నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వరి స్వయంగా మొక్కలు నాటి నీరు పోశారు. పచ్చదనం పెంచడం ద్వారానే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో చేగొండపల్లి సర్పంచ్ సీతామహాలక్ష్మి, నాయకులు ముచ్చిక శివకుమార్, సచివాలయ సిబ్బందితో పాటు కూటమి పార్టీల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్టీ కాలనీలో వీధి దీపాల సమస్యను పరిష్కరించాలి

గాయత్రి వార్తలు:

మండల కేంద్రంలోని చంద్రశేఖరపురం పంచాయతీ పరిధిలో గల దర్శితిమ్మక్కపల్లి గ్రామం ఎస్ టి కాలనీ లో వీధి దీపాలు వెలగక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం జిల్లా నాయకులు యు. వెంకటేశ్వర్లుకు గురువారం గ్రామానికి



చెందిన సిపిఎం కార్యకర్తలు పుల్లయ్య, నరసింహులు, రాంబాబు, అంకయ్యలు ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీ కాలనీలో స్తంభాలకు విద్యుత్ దీపాలు వెలగడం లేదని, దీంతో రాత్రి సమయంలో కాలనీవాసులు బయటకు వెళ్లడానికి భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు రాత్రి వేళల్లో రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమస్యనుపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేటట్లు కృషి చేయాలని వెంకటేశ్వర్లుకు తెలిపారు

# వైయస్సార్సీపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ముత్యాల నారాయణరెడ్డి




గాయత్రి వార్తలు:

వైఎస్ఆర్సిపి 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలదండ వేసి ఘన నివాళులర్పించారు అనంతరం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు ఈ సందర్భంగా ఆయనను సార్వతో సత్కరించి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు

# శ్రీకాళహస్తిలో ముగ్గురు గంజాయి స్మగ్లర్లు అరెస్ట్



శ్రీకాళహస్తి, మార్చి 12, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : మునిరత్నం

శ్రీకాళహస్తి పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎం.జి.ఎం హాస్పిటల్ సమీపంలో ముగ్గురు గంజాయి స్మగ్లర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి మీడియాకు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు గంజాయి రవాణాను అరికట్టేందుకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఈ అరెస్టులు జరిగినట్లు చెప్పారు. గురువారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో టూ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజుకు వచ్చిన సమాచారంపై పోలీసులు ఎం.జి ఎం హాస్పిటల్ వెనుక ఉన్న ఖాళీ స్థలం దగ్గర తనిఖీలు చేపట్టగా కోటంబేడి రాజు (20), దుర్గాప్రసాద్ (20), వర్షిత్ (20) అనే ముగ్గురు యువకులు రెండు కిలోల గంజాయితో పట్టుబడ్డారు. వారిని విచారించగా కోటంబేడి రాజు అరకు ప్రాంతం నుంచి గంజాయిని తెచ్చి దుర్గాప్రసాద్, వర్షిత్‌లకు అందజేస్తున్నట్లు పోలీసులకు తెలిపారన్నారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. అదేవిధంగా నిందితులపై గతంలో వెంకటగిరి, శ్రీకాళహస్తి, తొట్టంబేడు మరియు శ్రీకాళహస్తి రూరల్ పోలీస్ స్టేషన్లలో దొంగతనం మరియు గంజాయి కేసులు నమోదై, పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చినట్లు పోలీసులు గుర్తించారు.

# శ్రీకాళహస్తి రూరల్ సీ.ఐ ని కలిసిన హైకోర్టు అడ్వకేట్ రవికుమార్ మిత్ర బృందం

శ్రీకాళహస్తి, మార్చి 12, గాయత్రి వార్తలు:
రిపోర్టర్ :మునిరత్నం

శ్రీకాళహస్తి రూరల్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ ఇబ్రహీంని హైకోర్టు అడ్వకేట్ రవికుమార్ తన మిత్ర బృందంతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ ఇబ్రహీంకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, శ్రీకాళహస్తి ప్రాంతంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.అలాగే పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో హై కోర్ట్ అడ్వకేట్ మరియు హ్యూమన్ రైట్స్ స్టేట్ ప్రెసిడెంట్ అయిన రవికుమార్ తో పాటుగా ఎం.ఆర్ న్యూస్ ఛానల్ మునిరత్నం మరియు ప్రజా టీవీ రిపోర్టర్ సాయి పాల్గొన్నారు.



**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.